# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY AND SCIENCE

(UGC – AUTONOMOUS)

## Report on :

Awareness Programme on Career Opportunities in Indian Armed Forces held on 17th **of October 2022** By **Bangalore Defence Academy**

MITS NCC conducted an awareness programme on "Career Opportunities for Technical Graduates in Armed Forces".Mr.N.Arun Kumar, Officer of Bangalore defence academy was invited as Chief Guest  was received with the Guard-of-Honour by NCC Cadets. Along with us Dr. Kamal Basha sir also joined in this programme.

During his address, the Chief Guest enlightened the cadets on the NCC Special Entry Scheme into Armed Forces as an Officers, interviews and selection process in various fields like SSC, SSB, EME etc.



**మిట్స్ కళాశాలలో ఎన్‌సీసీ విద్యార్థులకు అవగాహన సదస్సు**

**అన్నమయ్య ప్రతినిధి, అక్టోబర్ 18(ప్రభ న్యూస్):** మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(మిట్స్) కళాశాలలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్(ఎన్‌సీసీ విద్యార్థులకు గ్రాడ్యుయేట్ కెరీర్ ఆపర్చునిటీస్ ఇన్ ఇండియన్ ఆర్మ్డ్ ఫోర్సెస్ అను అంశంపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరు డిఫెన్స్ అకాడమీకి చెందిన టీచ్ ఫ్యాకల్టీ అరుణ్‌కుమార్ హాజరై మాట్లాడారు. దేశ రక్షణకు వెన్నెముకల ఉన్న త్రివిధ దళాలైన ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీ రంగాలలో యువతకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులలో ఎన్‌సీసీ క్యాడెట్స్‌గా ఉన్న వారికి త్రివిధ దళాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువని దీనిని ప్రతి ఎన్‌సీసీ క్యాడెట్ సద్వినియోగం చేసుకోవాలన్నారు అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగాలలో ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు ఉన్న ప్రాముఖ్యత గురించి వివరిస్తూ యూపీఎస్సీ, టీజీసీ, ఎస్ఎస్‌సీ నందు టెక్ గ్రాడ్యుయేట్స్ ఉన్న అవకాశాలను తెలియజేశారు. అదే విధంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ ఆర్మీ, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్, ఇండియన్ నేవీ, ఇండియన్ కోస్ట్‌గార్డ్ వంటి వివిధ పారా మిలటరీ సంస్థలు, వివిధ అంతర్ సేవా సంస్థలు కూడా భారత సాయుధ దళాలకు సహాయపడతాయన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. యువరాజ్ మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా బీటెక్ చదువుతున్న ఎన్‌సీసీ క్యాడెట్స్ త్రివిధ దళాలకు ఉపయోగపడే పరిశోధనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ ఏ ఎన్ఓ లెఫ్టినెంట్ నవీన్‌కుమార్, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం